ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 177 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 5 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలపై ప్రధాని భద్రతా సమావేశం!

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి భద్రతా సమావేశాన్ని పిలిచి ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి దాడి తరువాత పెరిగిన శత్రుత్వాలపై హోం మంత్రి, రక్షణ మంత్రి, విదేశాంగ మంత్రి, ఆర్థిక మంత్రి, జాతీయ భద్రతా సలహాదారుతో కూడిన కమిటీతో పాటు ప్రధాని చర్చించారు. దౌత్యం, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని భారతదేశం అన్ని పార్టీలను కోరింది. మధ్యప్రాచ్యంలో యుద్ధం చమురు, పెట్రోలియంలతో పాటు దాని ఉత్పత్తుల వాణిజ్య షిప్పింగ్, సరఫరా గొలుసులపై ప్రభావం చూపుతుందని కూడా సమావేశంలో చర్చించారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఎర్ర సముద్రంతోపాటు ఏడెన్ గల్ఫ్ లోని కీలక మార్గాల్లో ..మిగతా 2లో

# భారీ ఎన్‌కౌంటర్

## 36 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 36 మంది నక్సల్స్ మృతి చెందారు. దండకారణ్యంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు జరుగుతున్నాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు, మందు గుండు సామగ్రి లభించడంతో.. ఆ ప్రాంతంలో మావోయిస్ట్ అగ్రనేతలు ఉన్నారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మావోయిస్టులను లేకుండా చేస్తామని కేంద్ర ప్రభుత్వం గట్టి హెచ్చరికలు చేసిన నేపథ్యంలో.. దండకారణ్యం నిత్యం కాల్పుల మోతతో దద్దరిల్లిపోతోంది. పోలీసులు, నక్సల్స్ మధ్య తరచూ భీకరంగా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. అయితే గత కొంత కాలంగా జరుగుతున్న ఆపరేషన్లలో భారీగా మావోయిస్టులు నేలకొరుగుతుండటంతో వారికి గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మరీ ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లలో మావోయిస్ట్ అగ్రనేతలను పోలీసులు, భద్రతా సిబ్బంది మట్టుబెడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో ఏకంగా 36 మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక ఆ ప్రాంతంలో మావోయిస్ట్ అగ్రనేతలు ఉన్నారనే పక్కా సమాచారం భద్రతా బలగాలకు అందింది. దీంతో వారు కాల్పులను మరింత ముమ్మరం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ రేంజ్‌లో ఉన్న



నారాయణ్‌పూర్– దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఎన్‌కౌంటర్ ప్రారంభం అయింది. అబూజ్‌మడ్ దండకారణ్యంలో మావోయిస్టులు ఉన్నారని.. వారిలో కొందరు అగ్రనేతలు కూడా ఉన్నారనే సమాచారం భద్రతా బలగాలకు అందడంతో ఆ ప్రాంతంలో స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే మావోయిస్టులు ఎదురుపడి కాల్పులకు దిగారు. దీంతో ఎదురు కాల్పులు ప్రారంభించిన భద్రతా బలగాలు ఇప్పటివరకు 36 మందిని మట్టుబెట్టాయి. ఇప్పటివరకు సంఘటనా స్థలంలో 36 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించామని.. పోలీసులు వెల్లడించారు. ఇక ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అందులో ఏకే-47 లాంటి అత్యాధునిక ఆయుధాలు లభించడంతో మావోయిస్టు అగ్రనేతలు సమావేశం ఏర్పాటు చేశారని.. వారు అక్కడే ఉన్నారని అనుమానిస్తున్న పోలీసులు ఆపరేషన్‌ను మరింత ముమ్మరం చేశారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతుండగా.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.



## తెలంగాణలో కొత్త స్పోర్ట్స్ పాలసీ

### రేవంత్ మార్క్ నిర్ణయాలు.. క్రీడాకారులకు మంచి రోజులొచ్చినట్టే

హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): తెలంగాణలో కొత్త స్పోర్ట్స్ పాలసీని సిద్ధం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే.. రూపొందించిన ముసాయిదాపై సంబంధిత శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే.. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు రేవంత్ రెడ్డి. 2036లో జరగబోయే ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త క్రీడా విధానం తయారు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. కొత్త స్పోర్ట్ పాలసీ ముసాయిదాపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, ఏపీ జితేందర్ రెడ్డి, ..మిగతా 2లో

## మరో 20 లక్షల మందికి త్వరలోనే రుణమాఫీ

ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడవద్దు
రుణమాఫీ, రైతు భరోసా,
రైతు బీమాను అమలు చేస్తాం
అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం
ఖచ్చితంగా రెండు లక్షల వరకు
రుణమాఫీ చేసి తీరుతాం
రుణ మాఫీ పూర్తి చేసి
రైతు భరోసా ప్రారంభిస్తాం
రైతన్నల ఆదరణతో
అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం
తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం మాట్లాడుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ..మిగతా 2లో

## 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

రుణమాఫీ కాలేదని
వ్యవసాయ మంత్రే చెప్పారు
సీఎం బండారం
మరోసారి బట్టబయలైంది
100% రుణమాఫీ పూర్తి చేశామన్నది
డొల్లమాటలే
రాబందు ప్రభుత్వంతో రైతులకు
ప్రయోజనం లేదు
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం ..మిగతా 2లో



## రెండో అత్యంత సంపన్నుడిగా జుకర్‌బర్గ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): ప్రస్తుతం ప్రపంచంలో రెండో అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్న అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఎందుకంటే తాజాగా మార్క్ జుకర్‌బర్గ్ తొలిసారిగా ప్రపంచంలోనే రెండో అత్యంత సంపన్నుడిగా అవతరించారు. ఈ క్రమంలో సంపద పరంగా జుకర్ బర్గ్.. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్‌ను వెనక్కినెట్టడం విశేషం. మెటా ప్లాట్‌ఫాం షేర్లలో నిరంతర పెరుగుదల కారణంగా ఈ ఘనతను సాధించారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం జుకర్‌బర్గ్ నికర విలువ గురువారం ఆల్ టైమ్ గరిష్ట స్థాయి \$206.2 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల సంపద పరంగా అమెజాన్ బెజోస్ కంటే \$1.1 బిలియన్లు ఎక్కువ పెరిగింది. ఇప్పుడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మాత్రమే అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన సంపద జుకర్‌బర్గ్ కంటే దాదాపు 50 బిలియన్ డాలర్లు ఎక్కువ. మెటా తన ఆన్‌లైన్ అడ్వర్టైజింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ..మిగతా 2లో

## కొండా సురేఖ ఆరోపణలపై రాహుల్ స్పందించాలి

### కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): మంత్రి కొండాసురేఖ వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీతో పాటు ప్రభుత్వాన్ని ఇరకటాంలోకి నెట్టేసినట్లున్నాయి. సినీ సెలబ్రిటీలు సమంత–నాగచైతన్య విడాకుల వ్యవహారంపై మంత్రి అనవసరంగా నోరుపారేసుకున్నారు. తనకు ఏమాత్రం సంబంధంలేని విషయాలపై కొండా సురేఖ పదేపదే ఆరోపణలు చేయటంతో ప్రతిపక్షపార్టీలకు కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వంపై దాడిచేయటానికి అస్త్రాలు ఇచ్చినట్లయ్యింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను టార్గెట్ చేయాలని అనుకున్న మంత్రి చివరకు రాజకీయాలతో ఎలాంటి సంబంధంలేని అక్కినేని కుటుంబం, సమంతపై తీవ్రమైన ఆరోపణలు చేసి రోడ్డుమీదకు లాగేశారు. బీజేపీ నేత, కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ ట్విట్టర్ వేదికగా రాహుల్ గాంధీకి వేసిన ప్రశ్నే నిదర్శనం. వైష్ణవ్ ..మిగతా 2లో



## ఎల్ఏసీ వెంబడి చైనా వేగంగా నిర్మిస్తోంది

### ఎయిర్ చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ వెల్లడి



న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): వాస్తవాధీన రేఖ వెంబడి, ముఖ్యంగా లద్దాఖ్ సెక్టార్‌లో చైనా వేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని వాయిసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారంనాడు తెలిపారు. ఇండియా సైతం అదే స్థాయిలో సరిహద్దుల వెంబడి సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు చెప్పారు. 'ఎయిర్ ఫోర్స్ డే' రానున్న నేపథ్యంలో శుక్రవరంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోని వివిధ చోట్ల నెలకొంటున్న ఉద్రిక్తతలు, యుద్ధాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ ..మిగతా 2లో



## నాగార్జున పిటిషన్‌పై విచారణ వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం): తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు అక్కినేని నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు గురువారం నాంపల్లి మనోరంజన్ కోర్టులో పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. నాగార్జున పిటిషన్ పై శుక్రవారం న్యాయస్థానం విచారణ చేపట్టాల్సి ఉండగా వాయిదా పడింది. న్యాయమూర్తి సెలవులో ఉండడంతో విచారణ సోమవారానికి వాయిదా వేశారు. నాగార్జున పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టనున్నారు. కాగా అక్కినేని నాగ చైతన్య, సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. నాగచైతన్య, సమంత విడాకులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ ఆమె మీడియా ముందు సంచలన ఆరోపణలు చేశారు. అయితే.. నాగార్జున, నాగచైతన్య కలిసి సమంతపై ఒత్తిడి తీసుకొచ్చారని.. అది నచ్చకే ఆమె తన భర్తతో విడాకులు తీసుకుందంటూ కొండా సురేఖ ఆరోపణలు చేయటం సర్వత్రా సంచలనంగా మారింది. ఈ విషయంపై అటు ఇండస్ట్రీ ప్రముఖులంతా విరుచుకుపడుతుండగా.. అటు బీఆర్ఎస్ నేతలు కూడా తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ పరిణామాలతో కొండా సురేఖ కాస్త వెనక్కి తగ్గి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అంటూ ట్వీట్ చేశారు.

# రాష్ట్రంలో మహిళలకు కరువైన భద్రత

## హెచ్చరించినా నిర్లక్ష్యం వీడని కాంగ్రెస్ సర్కార్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

హైదరాబాద్,అక్టోబర్4(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో బాలికలు, మహిళలకు భద్రత కరువైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడటం లేదని ఆగ్రహం వ్యక్తంచేరు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట అత్యాచార ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త నన్ను తీవ్రంగా కలచివేసిందన్నారు. హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం అని ఊదరగొట్టడమే కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలో మహిళలకు భద్రత లేదని తేటతెల్లమయిందంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. 'రాష్ట్రంలో బాలికలకు, మహిళలకు భద్రత కరువైంది. భద్రత కల్పించవలసిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది. ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడలేదు. ఫలితంగా ప్రతిరోజూ రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట అత్యాచార ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. 9 నెలల కాంగ్రెస్ పాలనలో రెండు వేలకు పైగా అత్యాచారాలు జరిగాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు. గత ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. షీ టీమ్స్, సఖి భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి భద్రత కల్పించింది. కానీ ఇందిరమ్మ రాజ్యం అని ఊదరగొట్టడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలో మహిళా భద్రత లేదని తేటతెల్లమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి శాంతి భద్రతల పర్యవేక్షణకు చర్యలు చేపట్టాలి. మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు'.





## 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

మొదటి పేజీ తరువాయి...

బండారం మరోసారి బట్టబయలైందని కేటీఆర్ అన్నారు. 100% రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి డొల్లమాటలే అని మరోసారి తేలిపోయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్న సన్నాసి మాటలు మోసం తప్ప మరొకటి కాదా అని ప్రశ్నించారు. రాబందు ప్రభుత్వం ఉంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, రేవంత్ అసమర్థత ధాన్యం దాతలకు కోలుకోలేని శాపమని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని మాయమాటలు చెప్పి.. మరోవైపు 10 నెలల తర్వాత కూడా 20 లక్షల మందిని మోసం చేశారని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి ?? అని ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే.. 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో ?? అని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదు.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబందుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోని శాపం అని ట్విటర్ వేదికగా సీఎం పై మండిపడ్డారు.

## మరో 20 లక్షల మందికి త్వరలోనే రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి...

వచ్చింది.. కష్టమైనా ఒక పథకాన్ని ఆపైన సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తాం.. అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం.. ఖచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతాం అనినారు. ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడవద్దు అని కోరారు. అలాగే, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. 25 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. మరో 25 వేల కోట్లు రైతుల ఖాతాలోకి రావాల్సినవి ఉన్నాయి.. మరో 20 లక్షల మంది రైతులకు త్వరలో రైతు రుణ మాఫీ డబ్బులు జమ చేస్తామని ఆయన చెప్పుకొచ్చారు. రుణ మాఫీ పూర్తి చేసి రైతు భరోసా ప్రారంభిస్తామని తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు.అలాగే, భారతదేశంలో ఎక్కువ పంటలను సాగు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. మన రాష్ట్రంలో ఒక కోటి 45 లక్షల టన్నుల వరి ధాన్యం పండిస్తున్నాం.. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా సీఎం రేవంత్ రెడ్డి కష్టపడుతున్నాడు.. ఈ సీజన్లో రైతులు ఎక్కువగా సన్న ధాన్యాన్ని పండించారు.. 500 రూపాయలు అదనంగా ఇచ్చి సన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన పాత్ర పోషించారు అని తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. భవిష్యత్ లో కాంగ్రెస్ కు మంచి భవిష్యత్ ఉండాలనే మహేష్ కు పీసీసీ పదవి ఇచ్చింది.. రాష్ట్రంలో ఈ సీజన్ లో కోటి 43 లక్షల టన్నుల ధాన్యం పండుతుంది.. దేశంలోనే ఇది అత్యధిక దిగుబడి.. రైతులు ఎన్ని సన్నాలు పండించిన 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తాం.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పుకొచ్చారు.

## రెండో అత్యంత సంపన్నుడిగా జుకర్‌బర్గ్

మొదటి పేజీ తరువాయి...

పనితీరును మెరుగుపరచడంలో సహాయపడటానికి దాని కృత్రిమ మేధస్సు పెట్టుబడులను దాని విక్రయాల వృద్ధికి ఒక కారణంగా పేర్కొంది. ఫిబ్రవరి 2022లో గోప్యతా మార్పుల కారణంగా ₹10 బిలియన్ల ఆదాయ నష్టాన్ని చవిచూసినట్లు Meta తెలిపింది. రెండో త్రైమాసిక అమ్మకాల గురించి గణాంకాల కంటే మెరుగ్గా నివేదికలు వచ్చిన నేపథ్యంలో మెటా షేర్లు 23% పెరిగాయి. దీంతో గురువారం కంపెనీ షేర్లు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 582.77 డాలర్ల వద్ద ముగిశాయి. డేటా సెంటర్‌లు, కంప్యూటింగ్ పవర్‌పై మెటా భారీగా ఖర్చు చేసింది. ఈ విషయంలో జుకర్‌బర్గ్ AI రేసులో ముందంజ వేయడానికి కృషి చేస్తున్నాడని చెప్పవచ్చు. ఈ క్రమంలో కంపెనీ దీర్ఘకాలిక ప్రాజెక్టులపై కూడా పని చేస్తుంది. వీటిలో ఓరియన్ ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్లాసెస్ కూడా ఉన్నాయి. వీటిని కంపెనీ గత నెలలో ప్రకటించింది. వాల్ స్ట్రీట్ ఏడాది పొడవునా మెటాపై స్థిరంగా బుల్లిష్ ట్రెండ్ కొనసాగింది. విశ్లేషకుల అంచనాలను మించిన త్రైమాసిక ఆదాయాలను కంపెనీ నిలకడగా నివేదించింది. జూలైలో మెటా తన రెండవ త్రైమాసిక అమ్మకాలు 22% పెరిగి ₹39.07 బిలియన్లకు చేరుకున్నాయి. ఇది వరుసగా నాలుగో త్రైమాసికంలో 20% కంటే ఎక్కువ ఆదాయ వృద్ధిని నమోదు చేసింది. కాలిఫోర్నియాకు చెందిన మెన్లో పార్క్ కంపెనీలో 13% వాటాను కలిగి ఉన్న జుకర్‌బర్గ్, ఈ ఏడాది ఇప్పటివరకు తన సంపదను ₹78 బిలియన్లను పెంచుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని 500 మంది ధనవంతులలో ఈ పెరుగుదలనే అత్యధికం కావడం విశేషం. దీంతో 40 ఏళ్ల జుకర్‌బర్గ్ ఈ ఏడాది సంపద సూచీలో నాలుగు స్థానాలు ఎగబాకారు. మెటాలో మార్క్ జుకర్‌బర్గ్‌కు 13% వాటా ఉంది.

## మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలపై ప్రధాని భద్రతా సమావేశం!

మొదటి పేజీ తరువాయి...

విస్తృత వాణిజ్య అంతరాయాలకు భారతదేశం సిద్ధంగా ఉందని అభిప్రయపడ్డారు. ఈ వివాదం సరుకు రవాణా ఛార్జీలలో గణనీయమైన పెరుగుదలకు దారితీయవచ్చు. లెబనాన్ లోని ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉంది. వారు ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్ మార్గాల ద్వారా వస్తువులను రవాణా చేసే వ్యాపార నౌకలపై చాలా దాడులకు బాధ్యత వహిస్తారు. గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇరాన్ మద్దతుగల హౌతీ మిలీషియా ఈ ప్రాంతంలో ప్రపంచ వాణిజ్యానికి అంతరాయం కలిగించింది. ఇది భారతదేశంలో పెట్రోలియం ఎగుమతులపై మాత్రమే ప్రభావం చూపింది.గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై పాలస్తీనా సాయుధ సమూహం హమాస్ దాడి చేసినప్పటి నుండి ఇజ్రాయెల్ నిరంతరం గాజాపై బాంబు దాడి చేస్తోంది. ఇందులో 40 వేల మందికి పైగా మరణించారు. లెబనాన్ లోని ఇరాన్ మద్దతుగల సాయుధ సమూహం హిజ్బుల్లా, పాలస్తీనాకు మద్దతుగా వచ్చినందుకు ఇజ్రాయెల్‌పై దాడి చేయడం ప్రారంభించింది. దీని కారణంగా, ఇజ్రాయెల్ లెబనాన్‌పై లక్షిత భూదాడులను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే హిజ్బుల్లా యొక్క 7 కమాండర్లను చంపింది.

## ఎల్ఏసీ వెంబడి చైనా వేగంగా నిర్మిస్తోంది

మొదటి పేజీ తరువాయి...

సవాళ్లను ఎదుర్కొనేందుకు దేశీయ ఆయుధ తయారీ వ్యవస్థలు ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా స్వదేశీ ఆయుధాలే ఉండాలన్నారు.మూడు యూనిట్ల ఎస్-400 మిజైల్ సిస్టమ్స్‌ను రష్యా నుంచి దిగుమతి అయ్యాయని, తక్కిన రెండు యూనిట్లను వచ్చే ఏడాది అందజేస్తామని ఆ దేశం వాగ్దానం చేసిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఏపీ సింగ్ తెలిపారు. ఇండియా వద్ద 83 లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్స్ (%తాజూం%) ఉన్నారు. త్వరలోనే 97 మార్క్ 1, మార్క్ 2 ఎయిర్‌క్రాఫ్ట్ సేకరించనున్నామని చెప్పారు. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే వెళ్లే మీడియం-రేంజ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిజైల్స్ (ఎంఆర్ఎస్ఏఎం), ఆకాష్ మిసైల్ సిస్టమ్ ను ప్రవేశపెట్టే ప్రక్రియ జరుగుతోందన్నారు. భారత్ అనవసరంగా దాడులకు వెళ్లదని, మనల్ని వెనక్కి నెట్టే ప్రయత్నం చేసినప్పుడే దానికి దీటుగా స్పందించాల్సి వస్తుందని పరోక్షంగా చైనాను ఉద్దేశించి అన్నారు. అందుకు సంబంధించిన తమ ప్లాన్స్ తమకు ఉంటాయని చెప్పారు. వారికంటే మనం మంచి శిక్షణ ఇవ్వగలుగుతున్నామని కచ్చితంగా చెప్పగలనని అన్నారు. టెక్నాలజీ పరంగా ప్రస్తుతానికి కొంత వెనకబడినప్పటికీ దానిని అధిగమిస్తామన్నారు. ప్రొడక్షన్ రేట్లకు సంబంధించి కొంత వెనకబడినా పురోగమిస్తామన్నారు. వీటికి సమయం పడుతుందని, రాత్రికి రాత్రే అన్నీ పూర్తికావని చెప్పారు.

## కొండా సురేఖ ఆరోపణలపై రాహుల్ స్పందించాలి

మొదటి పేజీ తరువాయి...

కొండా సురేఖ ఆరోపణలపై స్పందించాలని రాహుల్ ను డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనమని కేంద్రమంత్రి మండిపడ్డారు. సినీ పరిశ్రమను కాంగ్రెస్ ఏ విధంగా చూపించే ప్రయత్నాలు చేస్తోందో అర్థమవుతోందని వైష్ణవ్ అన్నారు. సమంత విడాకులపై కొండాసురేఖ అంత ఘోరమైన ఆరోపణలు చేసినా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. అంటే కొండా సురేఖ చేసిన ఓవర్ యాక్షన్ కు కేంద్రమంత్రి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ను పిక్చర్లోకి లాగుతున్నారు. పలువురు సినీ ప్రముఖులపై మంత్రి కొండాసురేఖ చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతిని కలిగించినట్లు చెప్పారు. నిజానికి అశ్వనీకి తెలంగాణాతో ఎలాంటి సంబంధంలేదు. అయినా సరే స్పందించారంటే కొండా సురేఖ చేసిన ఓవర్ యాక్షనే కారణమని చెప్పకతప్పదు. దేశానికి ఎంతో గర్వకారణమైన వినోదపరిశ్రమను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా చూస్తోందో కొండా ఆరోపణలు, వ్యాఖ్యలతో అందిరకీ తెలిసిందన్నారు. సమాజంలో ఇలాంటి విమర్శలకు తావులేదన్నారు. కొండా చేసిన వ్యాఖ్యల విషయంలో స్పందించకుండా ఉన్నారంటే ఆమె వ్యాఖ్యలకు మద్దతుగా ఉన్నట్లే కనిపిస్తోందని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు.



## ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణకు సహకరించిన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) జోగుళాంబ గద్వాల్ జిల్లా ఐజ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ . కృష్ణయ్య(పిసి 2258) బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ పి డి ఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేసే వారికి సహకరిస్తున్నారన్న సమాచారం మేరకు విచారణ చేపట్టగా ఈ విషయం ఋజువైనందున పై చర్య టిఎస్ సి రూల్స్ ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున శాఖపరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పోలీసు కానిస్టేబుల్ కృష్ణయ్య ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు అధికారుల పనితీరును, సమాజంలో వారి ప్రవర్తనను పోలీస్ శాఖ నిశితంగా పరిశీలిస్తుందని, పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలియజేశారు.



## తెలంగాణలో కొత్త స్పోర్ట్స్ పాలసీ

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డితో పాటు ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమై సమీక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను ప్రధానంగా చర్చించి అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ తరహాలో నిర్వహించాలన్నారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి దానికి ఛైర్మన్‌ను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండాలని కూడా సూచించారు. ఈ యూనివర్సిటీలో క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో చేర్చాలన్నారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్డేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఓయూలోని వెలోడ్రోమ్ ప్రముఖ క్రీడా మైదానాలు, స్టేడియంలు అన్నింటినీ ఒకే గొడుకు కిందకు తెచ్చి స్పోర్ట్ హబ్‌గా మార్చాలన్నారు. తెలంగాణ భౌగోళిక పరిస్థితులతో పాటు రాష్ట్ర యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని అభిప్రాయపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. శిక్షణకు దేశ విదేశాల్లో ఉన్న కోచ్‌లను రప్పించాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## పత్తి కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటు చేయండి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం) పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పత్తిని సజావుగా కొనుగోలు చేసే విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పత్తి కొనుగులు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సీజన్ లో జిల్లావ్యాప్తంగా 1.29 లక్షల విస్తీర్ణంలో పత్తి సాగు చేయడం జరిగిందన్నారు. ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున దాదాపు 12.91 పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. ఇందుకు గాను అలంపూర్ లో ఒక పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ పండించిన పత్తికి మద్దతు ధర అందాలంటే కచ్చితంగా తేమ శాతం 8-12 ఉండేటట్లు చూసుకోవాలన్నారు. నాణ్యమైన మేలు రకం పత్తికి కనీస మద్దతు %వ% 7 వేళ521 కాగా, మామూలు పత్తికి రూ. 7వేల121 చొప్పున చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేకరించిన పత్తిని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, సీసీఐ ద్వారా రైతులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చూడాలన్నారు. ఈ మాసంతం వరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, సీసీఐ కమర్షియల్ అధికారి రోహన్ దుబే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బతుకమ్మ, బతుకమ్మ ఊయాలో బంగారు బతుకమ్మ ఊయాలో





## ఆడిపాడిన విద్యార్థులు

మొయినాబాద్ అక్టోబర్ 04, (ప్రభాత ఉదయం) బతుకమ్మ, బతుకమ్మ ఊయాలో బంగారు బతుకమ్మ ఊయాలో అంటూ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు బతుకమ్మ సంబరాల్లో మునిగి తేలుతున్నారు. శుక్రవారం మండల పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యార్థులు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. యూనివర్సిటీ కళాశాలలో యాజమాన్యం ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో నిత్యం పుస్తకాలతో కుస్తీ పడే విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించడంతో ఆనందోత్సవంతో విద్యార్థులు ఆటపాటల్లో మునిగి తేలారు. కోలాటాలు, నృత్యాలు చేస్తూ గౌరమ్మ పాటలతో సంబరపడ్డారు. ఈ సందర్భంగా చైతన్య యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సాత్వికరెడ్డి సంబరాల్లో విద్యార్థులతో పాల్గొని ఆమె బతుకమ్మ, గౌరమ్మలకు పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు విద్యకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పాలుపంచుకున్నప్పుడే విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని సూచించారు. తెలంగాణ ప్రజలకు సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దమైన బతుకమ్మ పండుగ ఆడపడుచులకు పెద్ద పండుగ అని తెలిపారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను దేశవిదేశాల్లో వైభవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో ఉత్సవాన్ని నింపేందుకు బతుకమ్మ సంబరాలు కళాశాల తరపున నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు సెలవు దినాల్లో మీ గ్రామాల్లో మీ ఇళ్లల్లో బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ఉద్యోగులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఆయన తనయుడు, బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

## ఘనంగా స్వర్గీయ ఇంద్రారెడ్డి గారి జయంతి వేడుకలు



పట్లోళ్ల ఇంద్రారెడ్డి

బుద్వేల్, అక్టోబరు4(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి డైరీ ఫార్మ్ చౌరస్తాలో మాజీ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రా రెడ్డి జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి చిత్రపటానికి ఆయన తనయుడు, బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జోహార్ ఇంద్రన్న అంటూ నినదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ రథసారథి, మహానేత స్వర్గీయ ఇంద్రారెడ్డి సేవలు మరుపురానివన్నారు. , పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఇంద్రారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, సీనియర్ నాయకులు డి రమేష్ ముదిరాజ్, జె. చిత్తారి, వెంకటేష్, నోముల రాము యాదవ్, పచ్చ శ్రీనివాసులు, దయానంద్, అక్కెము రఘు యాదవ్, బండి రాజేష్ యాదవ్ నాయకులు, కార్యకర్తలు ఇంద్రన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో వెంకటరెడ్డితో సమావేశమైన అఖిలపక్ష పార్టీల నాయకులు

## రాజేంద్రనగర్ నియోజకవర్గం ఓటర్లు 6,17,679: ఆర్డిఓ వెంకట్ రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 6 లక్షల17 వేల హోటల్లో ఉన్నారని ఆర్డీవో కొప్పుల వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాజేందర్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ ఈఆర్వో కొప్పుల వెంకట్ రెడ్డితో వివిధ రాజకీయ పార్టీ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో కే వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... రాజేందర్ నగర్ అసెంబ్లీలో ఇప్పటివరకు :617679 ఓటర్స్ ఉన్నారని అందులో పురుషులు 319700, మహిళలు 297944, ఇతరులు 35 , ఇంకా కొత్తగా 12 పోలింగ్ బూతులు పెరిగాయని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ... గత ఎమ్మెల్యే , ఎంపీ ఎన్నికల్లో ఓటర్ లిస్టు అవకతవకలు ఉన్నాయని వాటిని సరి చేయాలని కోరారు. 10 నుంచి 15% దొంగ ఓట్లు ఉన్నాయని గతంలో కలెక్టర్ , ఆడియో కు ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. రాబోయే ఎలక్షన్లలో ఓటర్ లిస్ట్ ను సరిచేయాలని కోరారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ ,కాంగ్రెస్ పార్టీ ,ఎంఐఎం ,బీఎస్పీ ,పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటం

### పార్టీ మండల కమిటీ కార్యదర్శి కురుమయ్య

రాజేంద్రనగర్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) ప్రజా సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ కార్యదర్శి జి కుర్మయ్య అన్నారు. శుక్రవారం సిపిఎం శాఖ కార్యదర్శి ఎన్ జంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి . జి కురుమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమయ్య మాట్లాడుతూ... పార్టీ సభ్యులు కార్మికుల పక్షాన నిలబడి పనిచేయాలనివిజ్ఞప్తి చేశారు, ఎర్రజెండా అందులో సిపిఎం పార్టీ అంటే అడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు కార్మికులకు. అండగా ఉండి పని చేస్తుందని అన్నారు సిపిఎం పార్టీలో సభ్యులుగా ఉండడం అంటే ఎంతో గౌరవం అని ఆ గౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.. సమావేశంలో శాఖ కార్యదర్శి ఎన్ జంగయ్య, విజయ, యాదయ్య,శ్రీలత, చిట్టెమ్మ ,అనిత, సావిత్రి ,యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.




రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ ఎం సంగీత

## అత్తాపూర్ డివిజన్‌లో రోడ్డు పనులు ప్రారంభం

బుద్వేల్, అక్టోబరు4(ప్రభాత ఉదయం): అత్తాపూర్ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ శ్రీకారం చుట్టారు. సిరిమల్లె నగర్ ప్రధాన రహదారి సిసి రోడ్డు రూ. 5 లక్షల రూపాయల వ్యయంతో, జలాల్ బాబా నగర్ లో రూ. 11 లక్షల రూపాయ వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగింది. కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ, అత్తాపూర్ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో జీహెచ్ఎంసీ అధికారులతో ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే దశలవారీగా అధికారులతో చర్చించి పనులు పూర్తి చేయిస్తానని బస్తీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క సిసి రోడ్డు పనులు ఎటువంటి నాణ్యత లోపం లేకుండా చూడాలని ఇటు కాంట్రాక్టర్ కు అటు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నరసింహమూర్తి , వర్క్ ఇన్స్పెక్టర్ ఎ. రాజు, బీజేపీ నాయకులు బీటుకూరి సిద్దేశ్వర్, ఎల్ వెంకటేష్ బస్తీల ప్రజలు పాల్గొనడం జరిగింది

## గంటల తరబడి అత్తాపూర్ రోడ్లపై ట్రాఫిక్ జామ్

బుద్వేల్, అక్టోబరు4(ప్రభాత ఉదయం) : శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అత్తాపూర్ రోడ్లలో ట్రాఫిక్ జాం ఏర్పడింది. దీంతో వాహన దారులు, ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై వాహనాలు పాడయి ఆగిపోవడం, మంచినీటి పైపులైను లీకేజై నీరంతా రోడ్లమీదకి చేరడంతో ఈ ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని స్థానికులు తెలిపారు. గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడంతో కళాశాలల నుంచి ఇంటికి వచ్చే విద్యార్థులు, ఉద్యోగాల నుంచి ఇంటికి వచ్చే ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ట్రాఫిక్ జామ్ ను క్రమబద్ధీకరించడానికి ట్రాఫిక్ పోలీసులు నానా ఇబ్బందులు పడ్డారు.



అత్తాపూర్‌లో స్తంభించిన ట్రాఫిక్



## భవాని కాలనీలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీ (ప్రేమావతి పేట) లోగల ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తుశ్రద్ధలతో శుక్రవారం దేవి శరన్నవరాత్రులు సందర్భంగా రెండవ రోజు అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అలంకరించి భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం రాహుకాల దీపారాధన కుంకుమార్చనలు శ్రీమాత్రే నమః కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు.





లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో దుర్గామాతకు పూజలు చేస్తున్న బిజెపి నాయకులు అడికె రాజు

## లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా దుర్గామాత పూజలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడ లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత మండపం దగ్గర బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు అడీకే రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గ మాత ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో కాలనీ వాసులు బోలా సింగ్, మురారి రవి ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## చార్మినార్ వద్ద ఘనంగా బతుకమ్మ వేడుకలు

చార్మినార్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) పాతబస్తీ చార్మినార్ వద్ద బతుకమ్మ ఉత్సవాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహిళలు సామూహికంగా బతుకమ్మ ను పూలతో పేర్చి ఆటపాటలతో సంతోషంగా నిర్వహించారు.



చార్మినార్ వద్ద బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు

## కరాటే అభ్యసించడంతో ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం అభివృద్ధి



కరాటే శిక్షణ పొందు తున్న చిన్నారులు



కరాటే శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో స్థానిక నాయకులు

### కరాటే గ్రాండ్ మాస్టర్ బాలిశ్వర్

రాజేంద్రనగర్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) కరాటే అభ్యసించడం ద్వారా ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం అభివృద్ధివారియర్స్ కరాటే గ్రాండ్ మాస్టర్ బాలిశ్వర్ అన్నారుచెందుతాయని వారియర్స్ కరాటే గ్రాండ్ మాస్టర్ బాలిశ్వర్ అన్నారు. శుక్రవారం ఆప్కో కాలనీలోని నూతనంగా వారియర్స్ కరాటే క్లాస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలేశ్వర్ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితులలో పిల్లలంతా మొబైల్ ఫోన్లకు అలవాటు పడుతున్నారని అన్నారు. దీని కారణంగా వారి ఆలోచన శక్తి బలహీనమై అవకాశం ఉందన్నారు. కరాటే శిక్షణ ద్వారా విద్యలోనూ రాణించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఆప్కో కాలనీలో యాదవ్ భవన్ లో ప్రతిరోజు 6 నుంచి 7:30 వరకు కరాటే శిక్షణను కృష్ణ మాస్టర్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కరాటే ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మసన వెంకటేష్ యాదగిరి, గంజి వెంకటేష్, రాము యాదవ్, ఎల్లప్ప, సోమయ్య, నరేందర్, రవి, సూర్య కిరణ్, కరాటే మాస్టర్లు, విక్రమ్, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలి: సదాలక్ష్మి


వృద్ధులను సన్మానిస్తున్న ఎ. సదాలక్ష్మి




మాట్లాడుతున్న సదాలక్ష్మి

బుద్వేల్, అక్టోబరు4(ప్రభాత ఉదయం): వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ప్రేమగా ఆదరించాలని గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఎ సదాలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల.లో గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులను సన్మానించారు . కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల విద్యార్థులను ఉద్దేశించి సదా లక్ష్మీ ప్రసంగించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను తమ పిల్లలు ప్రేమగా, ఆత్మీయంగా చూసుకోవాలన్నారు. వృద్ధుల ఆలోచనలు పాటిస్తూ వారిని గౌరవిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వి శ్రీరాములు, కనకమామిడి జంగయ్య, ఎం మహాత్మారావు, లక్ష్మమ్మ, పార్వతమ్మ, యాదమ్మ, వెంకటమ్మ , చెన్నమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో పీర్లగూడెం శివరామ్, చంద్రకళ, కళ తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు పార్టీ సభ్యత్వం ఇస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

బుద్వేల్, అక్టోబరు 4 (ప్రభాత ఉదయం): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హైదర్ గూడ చౌరస్తా లో జరిగింది. ప్రజలను 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించి, నమో యాప్ ద్వారా బీజేపీ మెంబెర్ షిప్ ఇప్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్ లో 200 మందికి పైగా సభ్యత్వం తప్పకుండా చేయించాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నారగూడెం మల్లారెడ్డి, మోంద్ర కొమురయ్య , మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , ,అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్, కాడెం సుధాకర్, కే. కిరణ్ చారి, సులిగె వెంకటేష్ పాల్గొన్నారు.



## హిందూ సంస్కృతిని సనాతన ధర్మాన్ని కాపాడడం ప్రతి హిందూ బాధ్యత

### జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్

కూకట్‌పల్లి, అక్టోబర్ 04 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ మరియు బోర్డు కొరకు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన భజన కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకుడు, దేవాలయ కమిటీ సభ్యుడు బండారు ప్రసన్నాంజనేయులు మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సనాతన ధర్మం మరియు హిందూ సంస్కృతిని కాపాడుకోవడం భారతదేశంలో నివసిస్తున్న ప్రతి హిందూ బంధువులదని, ప్రతి ఒక్కరూ తమ మత ధర్మాన్ని పాటిస్తూ ఇతర మతస్తులను గౌరవించాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కొరకై అందరూ మద్దతు ఇవ్వవలెనని కోరారు అనంతరం కమిటీ సభ్యులందరూ ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్ , పవన్ , పులగం సుబ్బు , వెంకట సాయి , సూర్య, దేవాలయ కమిటీ సభ్యులు , కాలనీవాసులు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా: చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి,అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలిపిస్తే బస్తీని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే వెల్ఫేర్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం కమిటీ హాల్ లో అడక్ కమిటీ సభ్యులకు తన నామినేషన్ పత్రాలుతో పాటుగా రూపాయలు 15000 చెల్లించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇంటి యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీధర్ రెడ్డికి తమ మద్దతుని తెలిపారు. అదే విధంగా అన్ని పార్టీల నేతలు కూటమి అభ్యర్థిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. మార్పు కోసం బస్తీ ప్రజలు ఎదురు చూస్తున్నారని ఈసారి శ్రీధర్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తీర్మానం చేశారు. ఇంటి యజమానులు సైతం శ్రీధర్ రెడ్డి గెలుపును తమ వంతుగా కీలకంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా హాజరైన బస్తీవాసులు తెలిపారు. కార్యక్రమంలో కేశిరెడ్డి హన్మంత రెడ్డి, చర్ల రామ కృష్ణారెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, గంగుల రాజి రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, పర్వతాలు యాదవ్, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్యా, తడికల రాజి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, మురళీ, సంపత్ రెడ్డి, వెంకటేష్ మేస్త్రి, ఇంద్ర సేనా రెడ్డి, డాకురీ అక్కిరెడ్డి, మల్లేష్ యాదవ్, ఎడ్ల శ్యాం సుందర్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, వీరన్న, రాజనరసింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, టీ వీ పద్మ, విజయ శ్రీ,, కరుణ శ్రీ రెడ్డి, పద్మ, వెంకట లక్ష్మీ రెడ్డి, లావణ్య, లలిత, కర్ల తిరుపతి రెడ్డి, జగదీష్, శరత్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,శ్రీ కాంత్,సంతోష్ గుప్త,లక్ష్మణ్ మేస్త్రీ, మహేందర్ రెడ్డి, సాయిబాబా, వేంకటేశ్వర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బాలశౌరి, సురేందర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, స్వామి, నాగరాజు, ప్రతాప్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ చారీ, శేఖర్ రెడ్డి, రఘు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## బేగంపేట ప్రకాష్‌నగర్‌లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...

కూకట్‌పల్లి,అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం) దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలో గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బేగంపేట డివిజన్ ప్రకాష్ నగర్ లో విశాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాల్ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారుల నృత్యాలు చూపరులను విశేషంగా అలరించాయి. వారందరినీ రమేష్ అభినందిస్తూ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, రమేష్, టోచర్, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, కృష్ణారావు రమాదేవి, రాధా మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ మహోత్సవాలకు తగిన సదుపాయాలు కల్పించాలి

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి,అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి పరిధిలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీ, రామాలయం ప్రక్కన అంబిర్ చెరువు కట్ట మీద నిర్వహించే బతుకమ్మ దసరా మహోత్సవాలకు తగిన సదుపాయాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందించేవారు. అదేవిధంగా కూకట్ పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈఈ డి.గోవర్ధన్ గౌడ్ మరియు ఎస్.ఈ చిన్నారెడ్డి ను కూడా మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవాల ఏర్పాట్ల నిమిత్తం వినతి పత్రాన్ని కార్పొరేటర్ అందజేశారు. సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే పనులు ప్రారంభించి బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## చిన్న అనంతగిరి శివాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ చిన్న అనంతగిరి శివాలయం లో రాంబాగ్ ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు కొలవూ దీరారు. ఉదయంఉదయం అభిషేకం, సాయంత్రం, కుంకుమ అర్చన , మహిళాల చేత సామూహిక లలిత పారాయణం నిర్వహిస్తున్నట్లు కోశాధికారి సొత్ర భాష, ఆలయ కమిటీ ప్రతినిధులు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.




## యువతరానికి ఆదర్శప్రాయుడు ఇంద్రారెడ్డి

### ఆయన సేవలు మరువలేనివి. ఆయన లేని లోటు తీర్చలేనిది. పట్లోళ్ల కార్తిక్ రెడ్డి

శంషాబాద్, అక్టోబర్ 4( ప్రభాత ఉదయం) కార్మిక. విద్యాశాఖ. హోం శాఖ మంత్రిగా ఇంద్రారెడ్డి ఈ ప్రాంతానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయని ఆయన కుమారుడు టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి పేర్కొన్నారు. ఇంద్రారెడ్డి 70వ జయంతి సందర్భంగా శనివారం శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇంద్రారెడ్డి తన రాజకీయ చతురతతో ఎంతోమంది కొత్త తరం నాయకులను సృష్టించారని సామాన్యులను సైతం నాయకులుగా తీర్చిదిద్దారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషిచేసిన ఇంద్రారెడ్డి సహాయ సహకారాలతో అనేకమంది రాజకీయ నాయకులుగా ఎదిగారని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి కనిపిస్తుందని వివరించారు. ఇంద్రారెడ్డి లేని లోటు తీర్చలేనిదని కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శ్రవణ్ గౌడ్. శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్. మాజీ జెడ్పిటిసి బూర్కుంట సతీష్. టిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రెడ్డి. రాజేందర్. వెంకట్ రెడ్డి. గౌస్ పాషా. శ్రీశైలం యాదవ్. పాలమాకుల శ్రీనివాస్ రెడ్డి. హనుమంతు ముదిరాజ్. గూడెపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తరాలు మారిన యుగాలు గడిచిన ఇంద్రన్న ఎన్నటికి అమరులే

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి
### మరపురాని ప్రజానేత స్వర్గీయ టైగర్ పట్లోళ్ల ఇంద్రారెడ్డి
### ఘనంగా దివంగత నేత స్వర్గీయ తెలంగాణ టైగర్ ఇంద్రా రెడ్డి జయంతి

మొయినాబాద్ అక్టోబర్ 04 (ప్రభాత ఉదయం) పేద ప్రజలకు అండగా నిలిచి ఎన్నో విశేష సేవలందించిన పోరాట యోధుడు దివంగత నేత స్వర్గీయ టైగర్ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మొయినాబాద్ చౌరస్తాలో గల విగ్రహానికి కుమారులు కార్తీక్ రెడ్డి,కౌశిక్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డి గార్లతో కలిసి మాజీమంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి , మండల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.. మాజీ హోం మంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం అందరం కృషి చేద్దామని ఆయన సతీమణి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు . రంగారెడ్డి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విగ్రహానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా రెడ్డి పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఆమె మాట్లాడుతూ... ఇంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు ప్రజలు నేటికి ఆయనను గుర్తుంచుకోవడం ఎంతో ఆదర్శంగా ఉందని కొనియాడారు ప్రజలకు సేవలు చేసిన వారిని ఎన్నటికీ మర్చిపోలేరని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి రాహఫ్ భాయ్, సుధాకర్ యాదవ్ , బాల్ రాజ్ ,కొత్త మాణిక్ రెడ్డి , నరసింహ గౌడ్,మాజీ సర్పంచ్ మహబూబ్ భాయ్, మహేందర్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి మొర శీను, గణేష్ రెడ్డి , సుధాకర్ గ్రామ రామచందర్ ,మల్లేష్ శ్రీకాంత్ ప్రవీణ్,హాలీం భాయ్, పుసల పరమేష్ , రమేష్, రాజశేఖర్,ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు





# నేడు విద్యుత్ సరఫరాల అంతరాయం



రాజేంద్రనగర్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ పారి ప్రాథమిక వాడ, మధుబన్ వాటర్ ట్యాంక్ ప్రాంతం లలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు, కాటేదాన్ విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని రవి ఫుడ్ కంపెనీ, రామ్ చరణ్ ఆయిల్ మిల్ ప్రాంతాలలో శనివారం ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు, శాతం రాయి పారిశ్రామికవాడ విద్యుత్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలైన శాతం రాయి పారిశ్రామిక వాడ ప్రాంతాలలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు.

**మైలర్ దేవ్పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో...**

మైలార్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమత్రా నిమిత్తం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు వినాయక నగర్ కొంత భాగం, సుభాన్ కాలనీ, ఫేస్ వన్ ఫేస్ టు, మిలాన్ కాలని, హాశామాబాద్, దస్తగిరి నగర్, పల్లె చెరువు విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు ఆలీనగర్ , ఆహమ్మద్ నగర్, ఇండస్ట్రియల్ ఏరియా, తమిళ్ బస్తి ప్రాంతాలు, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు వినాయక నగర్, ఆలీనగర్, అహ్మద్ నగర్, ప్యాలెస్ వ్యూ కాలనీ,కింగ్స్ ఎవెన్యూ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. రిసెప్షన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు పి అండ్ టి కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో పి అండ్ టి కాలనీ, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్, లలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు హైదర్ షాకోట్ విద్యుత్ ఫ్రీడమ్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశస్త నగర్, తిరుమల గార్డెన్, రాధా థియేటర్స్, ఫేస్ టు, పావని హార్మోని విల్లాస్, బచ్చన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్, ప్రాంతాలలో మధ్యాహ్నం 12 నుండి 12:30 వరకు గంధం కూడా వ్యక్తి సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన పద్మశ్రీ హిల్స్ భాగ్యనగర్ కాలనీ రాధ నగర్ కేకే 3 రాధ నగర్ ఫేస్ 1 హీరా కాలనీ ఇంద్రారెడ్డి కాలనీ ప్రాంతాలలో మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు గంధంగూడ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన హిమగిరి కాలనీ గంధంగూడ, హైదర్ షా కోర్ట్ విలేజ్ ,సన్ సిటీ, జీన్స్ సల్బర్గ్, వెస్ట్ ఎండ్ కాలనీ ప్రాంతాలలో వివిధ మరమ్మతులు చెట్లు కొమ్మలు తొలగించడానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు ఈ విద్యుత్తు అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



మాజీ సీఎం కేసీఆర్‌కు తన కూతురు వివాహం ఆహ్వానం పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , మాజీమంత్రి మల్లారెడ్డి

## తన కూతురు శ్రేయ రెడ్డి వివాహ వేడుకలకు మాజీ సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్‌గిరి, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం) మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, మమతా రెడ్డి దంపతులు తన కూతురు శ్రేయ రెడ్డి వివాహానికి మాజీ సీఎం కేసీఆర్ ను మాజీ మంత్రి మల్లారెడ్డి తో కలిసి వివాహ ఆహ్వాన పత్రాన్ని అందజేసే ఆహ్వానించారు. ఈ నెల 27 వ తేదీన జరగనున్నతన ఏకైక కూతురు మర్రి శ్రేయా రెడ్డి, ఆదిత్యరెడ్డిల వివాహానికి హాజరై వదువరులను ఆశీర్వదించాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.సి.ఆర్‌కి వివాహ ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి మల్లారెడ్డి తో కలిసి అందజేశారు.



## రూ.3.51 కోట్ల కరెన్సీ నోట్లతో ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం) దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగం గా రెండో రోజైన శుక్రవారం గద్వాలలోని ప్రముఖ ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లు ధనలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. గద్వాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దాదాపు రూ.3.51 కోట్ల కరెన్సీ నోట్లతో అమ్మవారి ఆలయాన్ని పాలకవర్గం ముస్తాబు చేశారు. 500, 200, 100, 50, 20, 10 రూపాయల కొత్త నోట్లతో కన్యకా పరమేశ్వరి అమ్మవారి సుందరంగా తీర్చిదిద్దారు దేవి శరన్నవరాత్రిలో భాగంగా గద్వాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమని బండ్ల జ్యోతి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఆలూరు రామయ్య శెట్టి, మహిళా అధ్యక్షురాలు మధుమతి, నాయకులు రామకృష్ణ శెట్టి, ధర్మ నాయుడు, హనుమంతుయ్య శెట్టి, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాదే

## హైకోర్టులో వైద్య, రక్త దాన శిబిరం

హైదరాబాద్, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) హైకోర్టు ఆవరణలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ , నిర్మాణ్ ఆర్గనైజేషన్ సహకారంతో వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ అలోక్ ఆరాధే ప్రారంభించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ల పోషకుడు-ఇన్-చీఫ్ "మల్టీ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్, రక్తదాన శిబిరాన్ని" నిర్వహించారు . జస్టిస్ సుజోయ్ పాల్, న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్రానికి హైకోర్టు , ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ జస్టిస్ అభినంద్ కుమార్, షావలి, తెలంగాణ రాష్ట్రానికి హైకోర్టు న్యాయమూర్తి హైకోర్టు ఛైర్మన్ లీగల్ సర్వీసెస్ కమిటీ అతిథిగా విచ్చేశారు. ఈ శిబిరానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టులోని సహచర న్యాయమూర్తులు హాజరయ్యారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్ ఎ. నరసింహా రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎ. రవీందర్ రెడ్డి, హైదరాబాద్ లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ కుమార్ సహాయ్, నిర్మాణ్ ఫౌండర్ , సిఇఒ మయూర్ పట్నాల , సంస్థ ఈ శిబిరానికి ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరయ్యారు.



## శ్రీ బాలత్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ అంబభవాని మాత



కొత్తకోట, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొలువైన అత్యంత మహిమాన్వితురాలైన శ్రీ భవాని శంకర దేవాలయంలో దేవినవరాత్రులలో భాగంగా రెండవరోజు అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనిచ్చారు. శుక్రవారం ఉదయం అధికసంఖ్యలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో అభిషేఖాలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి భక్తులు తెచ్చిన చీర,సారె, పలహారాలను భక్తితో అమ్మవారికి సమర్పించి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రులలో రెండవరోజు పూర్తి స్థాయి అన్నదాతగా విశ్వమోహన్ చారి దంపతులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**ఈ-పాస్‌తో మాత్రమే ఎరువులు విక్రయించాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్**

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం)పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్ సూచించారు. మంగళవారం ధరూర్ రైతువేధికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో సడీఏఓ మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన వేరుశనగ పంటల సస్యరక్షణ చర్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. అనంతరం డీఏఓ ధరూర్ మండలంలోని ఫర్టిలైజర్ షాపులను ఎంఏఓ శ్రీలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలు ఫర్టిలైజర్స్, ఆగ్రో కెమికల్ షాపులను తనిఖీ చేసి, ప్రతి ఎరువు బస్తాను పాయింట్ ఆఫ్ సేల్ ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలన్నారు. ఈ మిషన్ లో ఉన్న బ్యాలెన్స్ ఎరువుల వివరాల ప్రకారం షాప్ లో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువులను వ్యక్తయించాలని లేనిపక్షంలో సంబంధిత డీలర్స్ షాప్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయ కమిటీ నూతన ఛైర్మన్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ఛైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ స్వీకారోత్సవం సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని నూతన ఆలయం ఛైర్మన్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కి నూతన ఛైర్మన్ నాగేశ్వర్ రెడ్డి గా నియమితులైన కొంకల నాగేశ్వర్ రెడ్డి, డైరెక్టర్స్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ ఆలయం నూతన అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి తో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## మత్స్యకారుల అభివృద్ధి కృషి చేస్తా: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4(ప్రభాత ఉదయం) మత్స్యకారుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకానికి ప్రోత్సహిస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంగాల చెరువు నందు గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి చేప పిల్లలను రిజర్వాయర్ లో వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం చేప పిల్లలను చెరువులలో వదలడం జరిగిందని తెలిపారు. మొత్తం 65,400 చేప పిల్లలను వదలడం జరిగిందని, ఈ చేప పిల్లలలో కట్లు, బొచ్చు, శీలావతి, మృగలు వంటి నాలుగు రకాల చేపలు ఉన్నాయని తెలిపారు. ఈ చేపలు స్థానిక మత్స్యకారులకు ముఖ్యమైన ఆదాయ వనరులను అందించడం ద్వారా, మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వంద శాతం రాయితీ పై మత్స్య కారులకు చేపపిల్లలను సరఫరా చేసిందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే, మన రాష్ట్రంలో నదులు , సముద్రాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఉన్న నీటి వనరులను సమర్థంగా ఉపయోగించుకొని చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ విధానంలో అన్ని చెరువులను అభివృద్ధి చేసి, చేప పిల్లలను పెంచేందుకు అనుకూలమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుజాత, అసిస్టెంట్ డైరెక్టర్ షకీలా భాను, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.